# ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశమును చర్చించుటకుగాను **ది.10-02-2026 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c,
విజయవాడ, తేది: 02-02-2026. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/495- విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు 2025-26వ సంవత్సరం నకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2026-27 సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, రెవెన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క బడ్జెట్ అంచనాలు తయారు చేయబడి కౌన్సిల్ వారి ఆమోదం కొరకు సమర్పించడమైనది.

కావున 2025-26 సంవత్సరమునకు సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2026-27వ సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచిన ముసాయిదా ప్రియాంబుల్ ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(B19-115606/2025)

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు,
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
ఫ్లోర్ లీడర్ గారులకు,
డిప్యూటీ మేయరు గారులకు,
గౌరవ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**దీ.10-02-2026 మంగళవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సర్వ సభ్య ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానము**
**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,<br>మేయరు మరియు సభాధ్యక్షులు. | 36) | శ్రీ మండేపూడి ఛటర్జీ |
| 2) | శ్రీమతి బెల్లం దుర్గ,<br>డిప్యూటీ మేయరు. | 37) | శ్రీమతి షేక్ రెహమతున్నీసా |
| 3) | శ్రీమతి అవుతు శ్రీశైలజ,<br>డిప్యూటీ మేయరు. | 38) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ |
| 4) | శ్రీమతి ఉద్ధంటి సునీత | 39) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి | 40) | శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్ |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 41) | శ్రీమతి పడిగపాటి చైతన్య రెడ్డి |
| 7) | శ్రీ జాస్తి సాంబశివ రావు | 42) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 8) | శ్రీ కలపాల అంబేద్కర్ | 43) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 9) | శ్రీ వియ్యపు అమర్ నాథ్ | 44) | శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య |
| 10) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 45) | శ్రీమతి గోదావరి గంగ |
| 11) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 46) | అత్తలూరి ఆదిలక్ష్మి |
| 12) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 47) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 13) | శ్రీమతి దేవినేని అపర్ణ | 48) | శ్రీ బోయి సత్యబాబు |
| 14) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 49) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 15) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 50) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 16) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 51) | శ్రీ మహాదేవు అప్పాజీ రావు |
| 17) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 52) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్ర రావు |
| 18) | శ్రీ వెంకట సత్యనారాయణ | 53) | శ్రీ యలకల చలపతి రావు |
| 19) | శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్ | 54) | శ్రీమతి ఇసరపు దేవి |
| 20) | శ్రీమతి పుప్పాల నరస కుమారి | 55) | శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా |
| 21) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 56) | శ్రీమతి కంచి దుర్గ |
| 22) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 57) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 23) | శ్రీమతి కుక్కల అనిత | 58) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 24) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | 59) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 25) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | 60) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 26) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | | |
| 27) | శ్రీమతి వీరమాచనేని లలిత | | **కో-ఆప్టెడ్ మెంబర్లు:** |
| 28) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 29) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి | 2) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 30) | శ్రీమతి పెనుమత్స శిరీష | 3) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 31) | శ్రీ చన్నగిరి రామమోహన రావు | 4) | శ్రీమతి జి.సుభాషిణి |
| 32) | శ్రీ వల్లూరి నాగ దుర్గ సాయి సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి) | | |
| 33) | శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల | | |
| 34) | శ్రీమతి బలసాని మణిమ్మ | | |
| 35) | శ్రీ బాలి గోవిందు | | |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

| కౌన్సిల్ బడ్జెట్ తీర్మానము నెం. | తీర్మానము |
|---|---|
| 1/495 | 23-01-2026 తేదీన విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) సమావేశములో ఆమోదించిన 281వ తీర్మానము ననుసరించి సాధారణ నిధులు 2025-2026వ సంవత్సరమునకు సంబంధించి రెవెన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2026-2027వ సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, రెవెన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క బడ్జెట్ అంచనాలు తయారు చేయబడిన డ్రాఫ్ట్ బడ్జెట్ పుస్తకములోని పేజి నెం.40 లో 19వ అంశము లోను రూ.150.00 కోట్లు మరియు కన్సెషనరి సమకూర్చే రూ.300.00 కోట్లు వెరశి మొత్తము రూ.450.00 కోట్లు మినహాయించి మరియు పేజి నెం.51 నందు గల 70వ అంశము, 72వ అంశముల యందు గల రూ.450.00 కోట్లు క్యాపిటల్ వ్యయం మినహాయించి ఆమోదించటమైనది. |

**<u>సవరణ తీర్మానములు:</u>**

**<u>పై అంశము నందు శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశ పెట్టగా శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 52వ వార్డు మెంబరు, శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు, శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు, శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబరు, శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు, శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు మరియు శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గార్లు బలపరచినారు:</u>**

1) జంతువుల నియంత్రణకు 2026-27 సం.నకు 6 కోట్ల 10 లక్షలు ఖర్చు చేస్తామని అంచనా వేసినారు. ఇది సరిపోదు. కుక్కలకి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలి కావున ఈ మొత్తాన్ని 10 కోట్లకు పెంచి సవరించాలి.
2) నగరంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు 2.95 లక్షలు అంచనాలు వేసినారు. ఈ మొత్తాన్ని 5 కోట్లకు పెంచాలి. పారిశుధ్య కార్మికులకు పనిముట్ల నిమిత్తము బడ్జెట్ లో 4.50 కోట్లు అంచనాలు సరిపోవు. కావున, ఈ మొత్తాలను 10 కోట్లకు పెంచాలి.
3) నగరములో పేదల ఆరోగ్య భద్రత కోసం ఆయుర్వేద – హెూమియో హాస్పటల్స్ కు వెళతారు. అక్కడ మందుల కొరత లేకుండా చూడాలి. ఈ సంవత్సరము బడ్జెట్ అంచనాలలో కేవలం 30 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ మొత్తాన్ని 1 కోటి రూపాయలు కేటాయిస్తూ సవరించాలి.
4) నగరంలో కాలుష్య నివారణకు వీలుగా మొక్కలు అధిక సంఖ్యలో పెంచాలి. కొత్తగా నర్సరీలు ఏర్పాటు చేయాలి. కావున 8 లక్షలు సరిపోవు. 25 లక్షలకు పెంచుతూ బడ్జెట్ సవరించాలి.
5) నగరములో హాస్పటల్స్ నిర్వహణ వ్యయానికి 2 లక్షలు కేటాయించారు. సరిపోవు. కావున, సవరించి 20 లక్షలు పెంచాలి.
6) నగరములో హెల్త్ క్యాంపుల నిర్వహణకు కేవలం బడ్జెట్ లో 7.50 లక్షలు మాత్రమే కేటాయించినారు. ఈ మొత్తాన్ని సవరించి 20 లక్షలకు పెంచి సవరించాలి.

7) నగరములో 16 నుండి 18 డివిజన్ లు కొండ ప్రాంతంలో ఉన్నాయి. 2 లక్షల 50 వేల మంది ఈ ప్రాంతంలో నివసిస్తున్నారు. కొండ ప్రాంతాల అభివృద్ధికి కేవలం బడ్జెట్ లో 5 కోట్లు మాత్రమే 2026-27సం.మునకు కేటాయించారు. కానీ ఈ మొత్తము సరిపోవు. కావున బడ్జెట్ ను సవరించి 10 కోట్లకు పెంచి సవరించవలసినదిగా కోరుతున్నాము.

8) నగరంలో తారు రోడ్ల నిర్వహణకు 12 కోట్లు కేటాయించారు. సరిపోవు. ఈ మొత్తాన్ని 20 కోట్లకు పెంచి సవరించాలి.

9) నగరంలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దోమల నిర్మూలనకు బడ్జెట్ లో 4 కోట్లు కేటాయించారు. దానిని సవరించి 10 కోట్లకు పెంచి సవరించాలి.

**పై సవరణ తీర్మానము ఆమోదించబడలేదు.**

పై ప్రతిపాదిత తీర్మానమునకు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింద పేర్కొన్న డిసెంట్ నోట్ లను రికార్డు చేయవలసినదిగా కోరియున్నారు:

1) "విజయవాడ నగరములో తుఫాను నీటి పారుదల కొరకు ఋణముగా (Loan for Storm Water Drainage) క్యాపిటల్ ఆదాయములో రూ.150,00,00,000/-లుగా (Page No.38) నందు 2026-27 బడ్జెట్ అంచనాలు పద్దుగా చూపబడినది. విజయవాడ నగరపాలక సంస్థకు గతంలో కేంద్ర ప్రభుత్వం Storm water drainage పథకము నిర్మాణము కొరకు 460 కోట్ల రూపాయలు మంజూరై ఆ నిధులలో రూ.172 కోట్ల నిధులతో కొన్ని పనులు పూర్తి చేయబడినవి. మిగిలిన రూ.289 కోట్లు నిధులతో చేపట్టాల్సిన ప్రణాళికా ప్రాజెక్టు పనులు నేటికీ పూర్తి చేయకపోవటం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ నిధులను విడుదల చేయలేదు. అప్పుడు ప్రణాళిక లో పేర్కొన్న ప్రాజెక్టు పెండింగ్ Storm water drainage పథకము పనులు పూర్తి చేయుటకు 2026-27 బడ్జెట్ అంచనా లందు రూ.150 కోట్లు ఋణముగా క్యాపిటల్ ఆదాయాలందు చూపటం జరిగిన అంశమును నేను నిరసిస్తూ తుఫాను నీటి పారుదల కొరకు CRDA మంజూరు చేసిన రూ.150 కోట్ల నిధులను మరియు రాష్ట్ర ప్రభుత్వం ఋణముగా కాకుండా గ్రాంటుగా రూ.150 కోట్లు మొత్తము రూ.300 కోట్లు గ్రాంటుగా విజయవాడ నగరములో Storm water drainage పథకము పనులు పూర్తి చేయుటకు క్యాపిటల్ ఆదాయం 2026-2027 పద్దుగా మంజూరు చేయాలని కోరుచున్నాను".

2) "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విజయవాడ నగరపాలక సంస్థకు రావలసిన గత Storm water drainage పథకము నిధులు రూ.289 కోట్లు బకాయిలు, AP రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు 100 + 50 = 150 కోట్లు గ్రాంట్ల నుండి రావలసిన బకాయి గ్రాంటు రూ.120 కోట్లు బుడమేరు వరద నివారణకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేస్తామన్న అభివృద్ధి నిధులు (వరద నష్టం పునరుద్ధరణ నిధులు) అమృత పథకం బకాయి నిధులు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులు, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ (సర్కిల్-I, II, III ఏరియా), కాలుష్య నియంత్రణ మండలి గ్రాంట్స్, STP ల నిర్వహణకు UNIDO గ్రాంట్లు, అభివృద్ధి కొరకు CSR నిధులు మరియు అన్నా క్యాంటీన్ ల నిర్వహణ కొరకు ప్రత్యేక నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రాబట్టుటకు తగిన చర్యలు చేపట్టి నగరాభివృద్ధికి కృషి చేయవలసినదిగా కోరుచున్నాను."

**రికార్డు చేయడమైనది.**

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.1-05 ని.లకు సమావేశము ముగిసినది.

(సం.) రాయన భాగ్యలక్ష్మి,
మేయర్ మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.